ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర - పెదగంట్యాడ: వాలంటీర్లకు న్యాయం చేయాలని కోరుతూ ఈ నెల 9న విజయవాడలో నిర్వహించనున్న వాలంటీర్ల ఆవేదన సదస్సుకు వెళ్లకుండా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కింగువ అచ్యుతరావును శుక్రవారం న్యూ పోర్టు పోలీసులు హౌస్ అరెస్టు చేసి పెదగంట్యాడ న్యూ పోర్టు పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కింగువ అచ్యుతరావు మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం వాలంటీర్లకు బకాయిలు చెల్లించాలని, గౌరవ వేతనం 10వేల రూపాయలు ఇచ్చి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాలంటీర్ల గోడును కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని విజయవాడలో వాలంటీర్ల సదస్సు తలపెడితే సదస్సుకు కూడా వెళ్లకుండా పోలీసులతో నోటీసులు ఇప్పిస్తున్నారని అన్నారు.

రోడ్డు మధ్యలో ముళ్ల కంచెలు

అరకొరగా పనులు చోద్యం చూస్తున్న అధికారులు

రోడ్డు మధ్యలో ముళ్ళ కంపలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఇదేదో రోడ్డు ప్రక్కనే ఉన్నటువంటి ముల్లకంప అనుకున్న ట్టయితే మీరు పొరపాటు పడినట్లే.... నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఉండే ఆనందపురం వయా బోని రహదారిలో గొట్టిపల్లి కల్లాలు వద్ద రోడ్డు మధ్యలో గొయ్యికి రక్షణగా ముళ్లకంపలను, పిచ్చి మొక్కలను పెంచుతున్నారు. వివరాల్లోకెళ్తే బోని రిజర్వాయర్ నుండి విశాఖ నగరానికి త్రాగునీరు అందించే పైపులైన్ ఈ రహదారి క్రింద నుండే నీరు పోతుంది. భారీ వాహనాలు రోడ్డుపైన ప్రయాణించడం వల్ల క్రింద ఉండేటటువంటి త్రాగునీటి పైపు నిత్యం మరమ్మతులకు గురవుతుంది. మరమ్మతులు చేయడమే గాని శాశ్వత పరిష్కారం చేయలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనేకమార్లు అధికారులకు విన్నవించిన పలు పత్రికల్లో కథనాలు ప్రచురించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వాహనదారులు స్థానికులు వాపోతున్నారు. పైపులైన్ మరమత్తులు అందక తాగునీరు వృధా అవుతుండడంతో పెద్ద మట్టి పోగు రోడ్డు మధ్యలో వేసి రక్షణగా ముళ్ళ చెట్లను పెంచుతున్నారు. దానివల్ల రోడ్డు చిన్నచిన్న రెండు పాయలుగా విడిపోవడం, దానికి తోడు నిత్యం రాత్రి వేళల్లో ఆనందపురం మార్కెట్‌కి వచ్చేటటువంటి రైతులు, వాహన దారులు ప్రమాదాలు బారిన పడుతున్నారు. కనీసం పట్టించుకునే నాధుడే కరువయ్యారని, ఇదిలా ఉండగా ఈ మంచినీటి పైపు లైన్ అటు రహదారి గ్రేటర్ విశాఖకు సంబంధించి ఉండటం వల్ల స్థానిక మండల పంచాయతీ అధికారులు కూడా పట్టించు కోవడంలేదని, ప్రయాణికులు ప్రజల ఇబ్బంది దృష్ట్యా రోడ్డుపై ఉన్న ముళ్లకంపలను తొలగించి శాశ్వత పరిష్కారం అన్వేషించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

ఏయూలో ఘనంగా కాళీపట్నం రామారావు జయంతి

విశాలాంధ్ర- విశాఖపట్నం: "కళా ప్రపూర్ణ" కాళీపట్నం రామారావు 100వ జయంతి వేడుకలు ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా కాళీపట్నం రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు శాఖ గౌరవాచార్యులు ఆచార్య వెలమల సిమ్మన్న రాసిన గ్రంథాన్ని తెలుగు శాఖ సమావేశం మందిరంలో శుక్రవారం ఆర్ట్స్ కామర్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగులో అగ్రసేని కథకుల్లో కాళీపట్నం రామారావు ఒకరు అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, 2008లో లోకనాయక్ ఫౌండేషన్ అవార్డు ప్రముఖ ప్రముఖ నటుడు ఎన్టీ రామారావు జాతీయ పురస్కారం కూడా అందుకున్నటువంటి మహానుభావులు రామారావు అని, కాళీపట్నం రామారావు తన కథల్లో సామాజిక వాస్తవికతను చిత్రీకరించారని అన్నారు. ప్రొఫెసర్ జర్రా అప్పారావు మాట్లాడుతూ కాళీపట్నం రామారావు నూరవ జయంతి ప్రారంభ సభ కూడా తెలుగు శాఖలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విజయవంతంగా జరిగిందన్నారు. అదే విధంగా 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలుగు శాఖలో ఆనందంగా నూరు సంవత్సరాల పండగ చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. గ్రంథకర్త ఆచార్య వెలమల సిమన్న మాట్లడుతూ యజ్ఞం, ఆర్తీ చావు, మొదలైన కథల్లో దళిత జీవితాన్ని చిత్రీకరించారని, శ్రామిక జీవిత చరిత్ర చిత్రీకరిస్తూ కుట్ర, తీర్పు, శాంతి కథలు రాశారని, అంతేకాకుండా హింస, జీవదార మొదలైన కథల్లో మానవ జీవితాన్ని లోతుగా చిత్రీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో కాళీపట్నం సుబ్బారావు, డాక్టర్ ఈశ్వరమ్మ, డాక్టర్ లావణ్య, డాక్టర్ వెంకటస్వామి, డాక్టర్ రత్న శేఖర్, డా.వెంకటేశ్వర్లు, డాక్టర్ సీతారత్నం, డాక్టర్ గిరీష్ కుమార్, డాక్టర్ ఎం.దాసు, డాక్టర్ ఎం.ప్రతాప్, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ కృష్ణవేణి, పరిశోధకులు స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నగర ఆర్మ్‌డ్ రిజర్వ్‌ను సందర్శించిన సీపీ

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: నగరంలో ఆర్మ్‌డ్ రిజర్వ్‌ను సీపీ శంఖబ్రాత బాగ్చి సందర్శించారు. నగర అర్ముడ్ రిజర్వ్‌లో యాన్యువల్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి సిబ్బంది పెరేడ్‌ను, పరిశీలన వాహనంలో సిబ్బంది టర్న్ ఔట్ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ యొక్క పనితీరు పరిశీలించారు. సిబ్బంది చేసిన లాఠీ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, పి.ఈ.టీ, బ్యాండు, వెపన్ స్ట్రిప్పింగ్ అండ్ అసెంబ్లింగ్‌లను పరిశీలించారు. అత్యవసర సమయాలలో గుంపులను చెదరగొట్టేందుకు వినియోగించే మల్టీ షెల్ లాంచర్, వజ్రా వాహనం ద్వారా వాడే మల్టీ బ్యారెల్ లాంచర్‌లను ప్రయోగించిన తీరును పరిశీలించారు. ఏ సమస్య వచ్చినా 79950 95799కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు.

ప్రచార కేంద్రం నిర్మాణంతో ఇబ్బందులు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి ప్రసాద్ స్కీమ్ పనులు ఇటీవల రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ పరిశీలించిన సంగతి పాఠకులకు విదితమే. అయితే కొండపై బస్సు స్టాండ్ వద్ద భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న ప్రచార కేంద్రం ఆ ప్రదేశంలో నిర్మించటం సరికాదని, ఉన్నఫలంగా నిర్మాణం ఆపాలని ఈ దేవస్థానం అధికారులను గతంలో దేవదాయ శాఖ అదనపు కమిషనర్ కె.రామచంద్ర మోహన్ ఆదేశించారు. కానీ ఆయన ఆదేశాలు బేఖాతర్ చేసి నిర్మాణం దాదాపు పూర్తిచేయటం జరిగింది. ఆ నిర్మాణం వలన భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇటీవల ఆయన అన్నారు.

11న భవన నిర్మాణ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర - భీమిలి: భవన నిర్మాణ రంగ సంస్థల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 11న జరుగు జీవీఎంసీ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక సిపిఐ, ఏఐటీయూసీ చెందిన నాయకులు శుక్రవారం తగరపువలస ముఖ్య కూడలిలో ఈ కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఇసుక తవ్వకం ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడం నిలిపివేయాలని, ప్రభుత్వమే ఇసుక ర్యాంపులు నడపాలని, అదే విధంగా ఇసుకపై అన్ని రకాల పన్నులు ఎత్తి వేయాలని, భవన నిర్మాణ సంక్షేమ

బోర్డు పున: ప్రారంభించాలని, పెండింగ్లో ఉన్న 42 వేల క్లెయిములకు నిధులు మంజూరు చేయాలని, కార్మిక సంక్షేమ బోర్డు నుండి గతంలో దారి మళ్లించిన నిధులను బోర్డుకి జమ చేయాలని డిమాండ్‌లతో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే.ఈశ్వరరావు, కే.రాంబాబు, ఎం.అప్పలరాజు, సిహెచ్.రామ్ పైడి, గోవింద తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎడ్‌సెట్‌లో స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించాలి

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఎడ్ సెట్‌లో స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఏయూ వీసీ జి.శశి భూషణరావు, రిజిస్ట్రార్ ఈఎన్ ధనుంజయ్‌రావును కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏ.ఐ.ఎస్.ఎఫ్) విశాఖ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు మాట్లాడుతూ యూనివర్సిటీలలో బీఈడీ కోసం విద్యార్థులు ఏపీ ఎడ్‌సెట్ ద్వారా ర్యాంక్ సాధించి ఒకటి, రెండవ కౌన్సిలింగ్‌లలో సీట్లు పొందడం జరిగిందని, అలాగే ర్యాంక్ వచ్చి కన్వీనర్ కోటాలో అడ్మిషన్ రానివారికి స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించి బిఈడి చేయాలనే విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్ ద్వారా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సెకండ్ కౌన్సిలింగ్ నిర్వహించి ఒక నెల గడుస్తుందని కానీ ఇంతవరకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించలేదని అన్నారు. జనవరి నెలలో బీఈడీ సెమిస్టర్ ఎగ్జామ్స్ రాబోతున్నాయని, ఇప్పటికే విద్యార్థులు స్పాట్ అడ్మిషన్స్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున వారి యొక్క భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని స్పాట్ అడ్మిషన్స్ ద్వారా అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉప కులపతి, రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందించి ఈ అంశాన్ని కచ్చితంగా ఉన్నత విద్యా మండలి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు జే.అభిషేక్, బి.నెహేమియా, హరికృష్ణ, పవన్ కళ్యాణ్, ఆదర్శ్ పాల్గొన్నారు.

ఉద్యోగులు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది సౌకర్యార్థం జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇండస్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ప్రారంభించారు. ఉద్యోగులు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్. భవానీ శంకర్, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు భాగస్వామ్యమయ్యారు. శిబిరం ప్రారంభంలో భాగంగా అక్కడ అందించే వైద్య సేవల గురించి కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు, మందుల పంపిణీ ఇతర ప్రక్రియలను పరిశీలించిన ఆయన వైద్య శిబిరం ఏర్పాటుపై సంతృప్తి వ్యక్తం చేశారు. రెవెన్యూ అసోసియేషన్ సభ్యులను, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను అభినందించారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని రెవెన్యూ అసోసియేషన్ భవనంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన శిబిరంలో ఇండస్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కలెక్టరేట్ అధికారులకు, ఉద్యోగులకు, కింది స్థాయి సిబ్బందికి వివిధ రకాల వైద్య సేవలందించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. సుమారు 100 మందికి పైగా వైద్య సేవలను పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.ఎ.త్రినాథ్, కార్యదర్శి సీహెచ్‌వి రమేష్, ఉపాధ్యక్షుడు డి.రాజేంద్ర వర్మ, ఇతర సభ్యులు ఇండస్ ఆసుపత్రి డీజీఎం లక్ష్మణ్, సీఈవో చంద్రమౌళి, న్యూరో ఫిజీషియన్ డా. లలిత, సిబ్బంది పాల్గొన్నారు.

టీఎన్‌టీయూసీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - మల్కాపురం: షిప్‌యార్డ్ పరిశ్రమలో శుక్రవారం టిఎన్‌టియుసి నూతన సంవత్సరం 2025కు గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆవరణలో యూనియన్ కార్యాలయం నందు చేపట్టారు.

ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ యూనియన్ కుటుంబ సభ్యులు కొత్త సంవత్సరం సభ్యత్వం కోసం అలాగే మన టీడీపీ 100 రూపాయలు ఇన్సూరెన్స్‌కు సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఉరుకుటి మురళి, కార్యదర్శి రాము, నాయకులు రమణ మహేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలపై పోస్టులు పెడితే తాట తీస్తాం

ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర - పీఎం పాలెం: వైసీపీ మునిగిపోయిన నావ అని, త్వరలోనే చరిత్ర పుటల్లో కలిసిపోతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఒకప్పుడు వైసీపీ అనే రాజకీయ పార్టీ ఒకటి ఉండేదని, ఒకసారి అధికారంలోకి వచ్చి తర్వాత అంతర్ధానమైపోయిందని భవిష్యత్ తరాలు చెప్పుకుంటాయని తెలిపారు. శుక్రవారం మధురవాడ జోనల్ ఆఫీస్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీకి ఎక్స్‌పైరీ డేట్ అయిపోయిందని చెప్పారు. మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలుకంటున్న జగన్మోహన్ రెడ్డికి 175 నియోజకవర్గాల్లో కనీసం సమన్వయకర్తలు దొరకని దుస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. వైసీపీ ముఖ్య నేతలు సైతం వేరే పార్టీల్లోకి వెళ్లిపోతున్నారని పేర్కొన్నారు. 23 సభ్యులున్న టీడీపీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలను లాక్కుంటే ప్రతిపక్ష హోదా కూడా దక్కదని సీఎంగా గత అసెంబ్లీలో అహంకారంతో మాట్లాడిన జగన్ 11 సభ్యులతోనే ప్రతిపక్ష హోదా గురించి వెంపర్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు.

అధికారం పోయాక శుద్ధ పూస కబుర్లు

సోషల్ మీడియాలో ఫార్వర్డ్ పోస్టులను చేసిన వారిని సైతం టార్గెట్ చేసి పోలీసు వేధింపులకు గురి చేసిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు శుద్ధ పూస కబుర్లు చెబుతున్నారని గంటా ధ్వజమెత్తారు. ఒక పోస్టు ఫార్వర్డ్ చేసిన కారణంగా తన ఆత్మీయ మిత్రుడు నలంద కిషోర్‌ను వేధించి పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై ఇష్టానుసారంగా సోషల్ మీడియా పోస్టులు పెడితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు.

శారదా పీఠం భూములు వెనక్కి తీసుకోవడంపై హర్షం

విశాలాంధ్ర - భీమిలి: శారదాపీఠానికి గత ప్రభుత్వం అడ్డగోలుగా కేటాయించిన భూములను కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం సంతోషంగా ఉందని విదసం కన్వీనర్ డా. బూసి వెంకటరావు అన్నారు. రాష్ట్రంలో ఇలాంటి భూ అక్రమ కేటాయింపులు అన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. శారదా పీఠం భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అధికారులు బోర్డులు పెట్టిన నేపథ్యంలో విదసం ప్రతినిధులు మరోసారి ఈ భూములను శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో వెంకటరావు మాట్లాడుతూ విదసం పోరాటానికి స్పందించిన ప్రభుత్వం పరాదీనం అయిన 225 కోట్ల రూపాయల ప్రజా ఆస్తిని కాపాడిందని కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ మంచి నిర్ణయం పట్ల ముఖ్యమంత్రికి విదసం ధన్యవాదాలు తెలుపుతుందన్నారు. వందల కోట్ల విలు వైన ఈ భూములేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వేల కొట్ల విలువైన ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, దళితుల భూములు ఇతర ప్రైవేటు భూములు వైసీపీ పెద్దలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డదారిలో నొక్కేసారని వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సరస్వతీ పవర్ భూముల్లో అసైన్డ్ భూములు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి ప్రకటన ఆధారంగా సర్వే చేసి అటవీ, అసైన్డ్ భూములు వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాజి ఓంకార్, బులా భాస్కర రావు, గుడాల ఈశ్వరరావు, మూర మహేశ్ పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

అయ్యా నేను జామి చక్రధర్ (లేటు నారాయణ, డో.నెం. 53-17-54/1, మద్దిల పాలెం, కృష్ణా కాలేజ్, విశాఖ పట్నం)లో నివా సముంటున్నాను. ఈనెల 2వ తేదీన ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ వైపు వెళ్తుండగా నా భార్య జామి శ్రీదేవి పేరుపై దేశపాత్రుని పాలెంలో 300 గజాల ఖాళీ స్థలం తాలూక ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. డాక్యుమెంట్ నెం.611 /208 బుక్ గల డాక్యుమెంట్ పోయింది. ఎవరికైనా దొరికిన యెడల ఫోన్ నెం.9573 177771కు తెలియజేయగలరు.

Name And DOB Change

I, NUNELA CHINNARAO, Father of No. 16112691F HAV ESWARARAO NUNELA, resident of 61-5-32, Venkannapalem, Malkapuram, Visakhapatnam, Andhra pradesh, Pin-530011 have changed my name and DOB from CHINNARAO and 01/07/1961 which is wrong to NUNELA CHINNARAO and 10/07/1956 which is correct vide affidavit No HF 0013866196 at visakhapatnam court dated 29.10.2024.

Name And DOB Change

I, NUNELA KANAKARATNAM, Mother of No.16112691F HAV ESWARA RAO NUNELA, resident of 61-5-32, Venkannapalem, Malkapuram, Visakhapatnam, Andhra pradesh, Pin-530011 have changed my name and DOB from KANAKA RATNAM and and 01/07/1964 which is wrong to NUNELA KANAKARATNAM and 20/05/1964 which is correct vide affidavit No HF 0013866195 at visakhapatnam court dated 29.10.2024.

ప్రజారోగ్యంపై శ్రద్ధ వహించండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని పారిశుద్ధ్య కార్మికులను, వైద్యారోగ్య సిబ్బందిని, అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. క్రమం తప్పకుండా ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలని, వాటి ఆవశ్యకతను ప్రజలకు వివరించాలని చెప్పారు. శుక్రవారం ఉదయం కంచరపాలెం ఓల్డ్ ఐటీఐ ప్రాంతంలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భాగస్వామ్యమయ్యారు. డీఎంహెచ్వో పి.జగదీశ్వర రావు, ఇతర అధికారులతో కలిసి కాలనీలోని పలు నివాసాలను సందర్శిం చారు. స్థానికులతో మాట్లాడారు. ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరో గ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు హితవు పలికారు. నీటితో ఉండే పాత్రలను, కుండీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు, ఇతరత్రా కీటకాలు దరి చేరకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆదేశించారు.

అక్షయపాత్ర భోజన శాల, యూపీహెచ్‌సీ సందర్శన

క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం పాత ఐటీఐ జంక్షన్, స్థానిక ఊర్వశి జంక్షన్ పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాలను, యూపీహెచ్‌సీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ క్రమంలో ముందుగా అక్షయ పాత్ర వారు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన తయారీ కేంద్రాన్ని సందర్శించారు. వారు వినియోగించే సరుకుల నాణ్యతను పరిశీలించారు. తాజా కూరగాయలను, నాణ్యమైన నూనెలు, పప్పులు వినియోగించాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు చెప్పారు. అక్కడ కొంచెం వాడిపోయి ఉన్న కేరట్ దుంపలను చూసిన ఆయన వాటిని తక్షణమే మార్చాలని, కూరల తయారీలో వాటిని వినియోగిం చవద్దని నిర్వాహకులకు కలెక్టర్ చెప్పారు. అనంతరం భోజనశాలలో కలియ తిరిగిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు.

పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

తర్వాత ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో కాసేపు వివిధ అంశాలపై మాట్లాడారు. వారిలో ఉన్న విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించారు. విద్యాపరమైన సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక యూపీహెచ్‌సీని సందర్శించి.. అక్కడి పరిస్థితులను గమనించారు. వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని వైద్యాధికారులకు సూచించారు. టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. తదుపరి ఊర్వశి జంక్షన్ వద్ద గల అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు అందుతున్న ఆహార పట్టికలను, ఇతర రికార్డులను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. చిన్నారులతో కాసేపు ముచ్చటించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందే సేవలపై ఆరా తీశారు. సమయ పాలన పాటించాలని, చిన్నారులను జాగ్రత్తగా చూసుకోవాలని, వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని సూచించారు.

PUBLIC NOTICE/ప్రకటన

Before the Hon'ble Andhra Pradesh State Consumer Disputes Redressal Commission,
Civil Supplies and Food Commission Building, Beside Siris Company Compound, M.G.Road, Kanuru, Vijayawda 520007
F.A.No.313/2024 (A.No.313/2024)
(Against the orders passed in L.A.No.11/2018 on the file of the Hon'ble District Consumer Disputes Redressal Commission. Rajahmahendravaram)

Between
Gopalam Veeraiah (Died) and three Others - Appellants
And
1) Sri Lakshmipriya Estates Pvt. Ltd., Represented by its Managing Director, N.H.Chandramouleeswara Reddy, Plot No.12, Vijaynagar Palace Layout, Peda Waltair, Visakhapatnam - 530 017 **- Respondent No.1**
2) Ganni Veeranjaneyulu **- Respondent No.2**
3) V.V. Balakrishna Rao **- Respondent No.3**
4) Gudiputi Chandramouli **- Respondent No.4**
Aged 63 years, Executive Branch Manager, Sri Lakshmipriya Estates Pvt. Ltd.,Branch Office, D.No. 80-22-5,J.N.Road, Rajahmundry-533 103 **- Respondents**

పైన పేర్కొనబడిన అప్పీలులో ఒకటవ మరియు నాలుగవ రెస్పాండెంట్లు అయిన పైన పేర్కొనబడిన మీ ఇరువురికి Hon'ble APSCDR Commission వారు పంపిన రిజిష్టరు నోటీసు మరియు Hon'ble APSCDR Commission వారి ఆర్డర్ ప్రకారం పంపిన పర్సనల్ నోటీసు మీరు తీసుకోకుండా త్రిప్పి పంపినారు. కావున పైన పేర్కొనబడిన అప్పీలులో మీ ఇరువురు **ది.25-11-2024వ తేదీన ఉదయం 10-30 గంటలకు** Hon'ble APSCDR Commission వారి ముందు హాజరయి మీ అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపగలరు. అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును / పరిష్కరించబడును. (గౌరవ Hon'ble APSCDR Commission కానూరు, విజయవాడ వారి ఉత్తర్వులతో)

K.Venkateswarlu, Advocate,
Flat No. 1409, Aadhya Grande, Opp. Scotspine Inernational School, Navata Transport Road, Kanuru, Vijayawada-7,
Mob : 7989881173

PUBLIC NOTICE/ప్రకటన

Before the Hon'ble Andhra Pradesh State Consumer Disputes Redressal Commission,
Civil Supplies and Food Commission Building, Beside Siris Company Compound, M.G.Road, Kanuru, Vijayawda 520007
F.A.No.312/2024 (A.No.312/2024)
(Against the orders passed in L.A.No.10/2018 on the file of the Hon'ble District Consumer Disputes Redressal Commission. Rajahmahendravaram)

Between
Yalamanchali Satyavathi - Appellant
And
1) Sri Lakshmipriya Estates Pvt. Ltd., Represented by its Managing Director, N.H.Chandramouleeswara Reddy, Plot No.12, Vijaynagar Palace Layout, Peda Waltair, Visakhapatnam - 530 017 **- Respondent No.1**
2) Ganni Veeranjaneyulu - Respondent No.2
3) V.V. Balakrishna Rao - Respondent No.3
4) Gudiputi Chandramouli - Respondent No.4
Aged 63 years, Executive Branch Manager, Sri Lakshmipriya Estates Pvt. Ltd.,Branch Office, D.No. 80-22-5,J.N.Road, Rajahmundry-533 103 **- Respondents**

పైన పేర్కొనబడిన అప్పీలులో ఒకటవ మరియు నాలుగవ రెస్పాండెంట్లు అయిన పైన పేర్కొనబడిన మీ ఇరువురికి Hon'ble APSCDR Commission వారు పంపిన రిజిష్టరు నోటీసు మరియు Hon'ble APSCDR Commission వారి ఆర్డర్ ప్రకారం పంపిన పర్సనల్ నోటీసు మీరు తీసుకోకుండా త్రిప్పి పంపినారు. కావున పైన పేర్కొనబడిన అప్పీలులో మీ ఇరువురు **ది.25-11-2024వ తేదీన ఉదయం 10-30 గంటలకు** Hon'ble APSCDR Commission వారి ముందు హాజరయి మీ అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపగలరు. అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును / పరిష్కరించబడును. (గౌరవ Hon'ble APSCDR Commission కానూరు, విజయవాడ వారి ఉత్తర్వులతో)

Anjaneyulu Gopalam, Advocate,
D.No. 80-30-8/1, I & II Floor, Arepalli Subba Rao Gaari St., 3rd Lane, Jayasree Gardens, A.V.A.Road, Rajahmahendravaram, Pin : 533 103
Mob : 7989646645, 9393794948

విశాలాంధ్ర విశాఖపట్నం
పేజి :2
శనివారం 9, నవంబర్, 2024

ప్రణాళిక బద్ధంగా నిర్మాణాలు ఉంటే భవిష్యత్తు తరాలకు బంగారు బాటే...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రణాళికాబద్ధంగా నిర్మాణాలు ఉంటే భవిష్యత్తు తరాలకు బంగారు బాటేనని అందుకు పట్టణ ప్రణాళిక ఉద్యోగుల కృషి ఎనలేనిదని డిటిసిపి ఆర్‌జే విద్యుల్లత అభిప్రాయపడ్డారు. ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం మంగళగిరి డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పట్టణ ప్రణాళిక సంఘం అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, కార్యదర్శి మోహన్‌బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర పట్టణ ప్రణాళిక సంచాలకులు ఆర్‌జే విద్యుల్లతని, అదనపు సంచాలకులు శ్రీనివాసులుని, జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి కె.ప్రభాకర్‌రావును రాష్ట్ర పట్టణ, గ్రామ సంచాలకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణాళిక దినోత్సవ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యుల్లత మాట్లాడుతూ ప్రస్తుతం, దేశ, రాష్ట్ర అభివృద్ధిలో పట్టణ ప్రణాళిక శాఖ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, పట్టణ ప్రణాళిక మౌలిక సదుపాయముల కల్పనలో, పట్టణాలు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చెందుటకు బాధ్యతగా వ్యవహరి స్తుందని తెలియజేశారు. చిన్న చిన్న నగరాలే మెట్రో నగరాలుగా రూపాం తరం చెందుతూ భవిష్యత్తు తరాలకు అందుబాటులో మహానగరాలుగా తీర్చిదిద్దడంలో పట్టణ ప్రణాళిక అధికారులు సిబ్బంది ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. పట్టణ ప్రణాళిక సిబ్బంది, పట్టణ

ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవంలో డిటిసిపి ఆర్‌జే విద్యుల్లత

ప్రణాళిక ప్రాముఖ్యతను ప్రజలలోకి తీసుకొని వెళ్ళి, ప్రణాళిక బద్ధంగా గృహ నిర్మాణాలు చేపట్టుటకు సహాయం చేయాలని కోరారు. ప్రణాళికా బద్ధంగా ప్రజలు ఉంటే భవిష్యత్తు తరాలకు ఎంతో దోహదపడుతుందన్నారు. మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్‌ల్లో, మహానగరాల్లో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అనేక ఒత్తిడికి లోనై విధులు నిర్వహిస్తున్నారని అరకొర సిబ్బందితో తీవ్రమైన పని భారంతో భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక ఉద్యోగులందరినీ ఆమె అభినందించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కే.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణాలు నగరాలు అభివృద్ధి కోసం రహదారుల విస్తరణతో పాటు అనేక నగరాల రూపకల్పనలో పట్టణ ప్రణాళిక అధికారుల కృషి ఎనలేనిదని, సిబ్బంది కొరతను ప్రభుత్వం తీర్చాలని, అర్హులైన వారందరికీ పదోన్నతులు కల్పించి పట్టణ ప్రణాళిక విభాగాన్ని మరింత పటిష్టం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షులు బేగ్, ట్రెజరర్ కృష్ణ, రాజ్యలక్ష్మి, ఏపిఓ పి.నాయుడు, టీపీఓ సిఆర్డిఏ శైలజ, సంజీవ్ రత్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో జీవీఎంసీ కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర - భీమిలి: తిమ్మాపురం ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ 1వ జోన్ 4వ వార్డ్ పరిధిలోని తిమ్మాపురంలో కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలరావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా 4వ వార్డు కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి పలు సమస్యలను తెలియపరచగా కమిషనర్ స్పందిస్తూ తిమ్మాపురం ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ముఖ్యంగా తాగునీటి సమస్య ఉందని అందుకు ఈ.ఎల్.ఎస్.ఆర్ నీటి ట్యాంకును, అలాగే పలుచోట్ల బోర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజును ఆదేశించారు. ఈ ప్రాంతంలో విద్యుత్ దీపాలు సరిగా లేనందున విద్యుత్ దీపాలు ఏర్పాటు పై చర్యలు తీసుకుంటున్నామని, ఇక్కడ పలు నివాసాలకు ఆస్తి పన్నులు విధించాలని కార్పొరేటర్ తెలిపారని వాటికి పన్నులు వేసేందుకు పరిశీలిస్తామని తెలిపారు. తిమ్మాపురం ప్రాంతంలో నిరుపయోగంగా శిధిలాయవస్థలో ఉన్న పురాతన తుఫాన్ రక్షక భవనాలు నాలుగు ఉన్నాయని వాటిని పరిశీలించి కార్పొరేటర్ విన్నపం మేరకు తొలగించేందుకు చర్యలు చేపడ తామన్నారు. తిమ్మాపురం పరిసర ప్రాంతాలలో పలుచోట్ల భూ ఆక్రమణలు జరుగుతు న్నాయని వాటిపై నిఘా ఏర్పాటు చేసి ఆక్రమణలు జరగకుండా చూడాలని ఏసిపి రామకృష్ణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయక ఇంజనీరు సురేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు అవంతిలో హెచ్.ఆర్‌ల సదస్సు

విశాలాంధ్ర - భీమిలి: తగరపువలస అవంతి కళాశాలలో వైజాగ్ రీజియన్‌కు చెందిన వివిధ పరిశ్రమల హెచ్.ఆర్‌లతో ముఖాముఖి కార్యక్రమాన్ని 9వ తేదీన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సుకు అవంతి కళాశాల ఛైర్మన్, మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తారన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఎం సమరభేరి

విశాలాంధ్ర - భీమిలి: అధిక ధరలు, విద్యుత్ చార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని చేపడుతున్న ప్రజా చైతన్య ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ భీమిలి సిపిఎం పార్టీ జోన్ కమిటీ ఆధ్వర్యంలో జీవీఎంసీ ఒకటో వార్డులో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ భీమిలి జూన్ కార్యదర్శి ఆర్‌ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీలు పేరట సామాన్య ప్రజలపై భారాలు వేయడానికి ప్రభుత్వం విద్యుత్ సంస్థలు ప్రయత్నం చేస్తున్నాయని వెంటనే అటువంటి ప్రయత్నం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కమిటీ నాయకులు రవ్వ నర్సింగరావు, ఎస్.అప్పలనాయుడు, వాళ్ల నాగరాజు, రీస్ నరసింగరావు పాల్గొన్నారు.

10 నుంచి జీ తెలుగు సింగింగ్ షో సరిగమప సీజన్ 16

విశాలాంధ్ర/ విశాఖపట్నం : తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మ్యూజికల్ రియాలిటీ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10 నుండి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటల నుంచి 10 గంటల వరకు జీ తెలుగులో ప్రసారం కానుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ సీజన్కి సంగీత దిగ్గజాలు కోటి, ఎస్పీ శైలజ, కాసర్ల శ్యామ్తో ఈ సీజన్ ఉత్తేజకరమైన ప్రదర్శనలు, మనసును హత్తుకునే పాటలతో సంగీత ప్రియులకు మరింత వినోదం పంచబో తోందన్నారు. ప్రతి కంటెస్టెంట్ తమ ఆకట్టుకునే ప్రదర్శనలతో తెలుగు ప్రేక్షకులకు ఫేవరెట్గా మారుతున్నారన్నారు. ఔత్సాహిక గాయకులు తదుపరి సింగింగ్ సెన్సేషన్ టైటిల్ కోసం పోటీ పడుతుండటంతో థ్రిల్లింగ్ కాంపిటీషన్లు, మరచిపోలేని క్షణాలను అందిస్తూ ప్రతి వీకెండ్ను మరింత స్పెషల్ చేస్తోందన్నారు. ఆదివారం అంతులేని వినోదం అందించే ఉద్దేశంతో జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రసార సమయాన్ని మరింత పెంచిందన్నారు. జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటలకు, తప్పక చూడలన్నారు.

గాంధీజీ వీధిలో టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రార్థన కాలనీ 61వ వార్డు గాంధీజీ వీధిలో శుక్రవారం ఆ వార్డు మహిళా అధ్యక్షురాలు సర్వసుద్ది శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు జరిగింది. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో స్థానిక మహిళలను కలిసి పార్టీ సభ్యత నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర - పద్మనాభం: హెచ్‌బి కాలనీకి చెందిన గంగిరెడ్ల వర్ధన్(20) అనే యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ఈ నెల 6న రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న యువకుడు పద్మనాభం మండలంలోని ఏనుగుల పాలెం గ్రామం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వాహనం అదుపు తప్పడంతో సెల్ఫ్ యాక్సిడెంట్‌కి గురయ్యాడు. ప్రమాదానికి గురైన యువకుడిని వైద్య సేవలు కొరకు చేర్చి వైద్యం అందించినప్పటికీ ఈ నెల 7న మృతి చెందినట్టు పద్మనాభం పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై పద్మనాభం పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

రూ.15 లక్షల వ్యయంతో రోడ్డు పనులు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని లోడగలవానిపాలెం పంచాయతీ శ్రమ జీవుల కాలనీలో గురువారం 15 లక్షల రూపాయలతో రోడ్డు పనులు చేపట్టారు. ఎంజి ఎన్‌ఆర్జిఎస్ నిధులతో శ్రమజీవులు కాలనీలో వీధి రోడ్లు ఏర్పాటుకు స్థానిక మాజీ సర్పంచ్ లోడగల రమణ, మాజీ ఎంపీటీసీ లోడగల వెంకట్రావు పనులు ప్రారంభించారు. శ్రమజీవుల కాలనీలో 15 లక్షలతో సగం రోడ్లు ఏర్పాటుకు పనులు ప్రారంభించామని మరల నిధులు మంజూరు అయిన తర్వాత మిగతా పనులు చేపడతామని నాయకులు చెప్పడంతో కాలనీవాసులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బమ్మిడి తారక్, రౌతు వెంకట్రావు, కంచిబోయిన శ్రీను ,పైడిరాజు, ఉప సర్పంచ్ ఈగల నాగరాజు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ లోడగల సన్యాసి జనసేన నాయకులు నమ్మి శ్రీను, కొయ్యి నాని, ఆల్తి రాజు, అప్పారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

Lexlegis.ai నుంచి ఇంటరాక్ట్ ఫ్యూచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖపట్నం: లీగల్ టెక్నాలజీ అండ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం)లో అగ్రగామిగా ఉన్న Lexlegis.ai విప్లవాత్మక ఫీచర్ ఇంటరాక్ట్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. డాక్యుమెంట్ వర్క్ ఫ్లోలను న్యాయ నిపుణులు నిర్వహించడం, విశ్లేషించడం మరియు ఆప్టిమైజ్ చేసే విధానాలలో కొత్త మార్పు తీసుకురావడానికి ఇది రూపొందించబడింది. Lexlegis.aiని శక్తివంతమైన న్యాయ పరిశోధన సాధనంగా మరింత అభివృద్ధి చేస్తూ ఇంటరాక్ట్ ఒక కొత్త పరిణామాన్ని ఆవిష్కరిస్తోంది. ఇది Lexlegis.aiని సమగ్ర కేసు నిర్వహణ పరిష్కారంగా మారుస్తుంది. ఏఐ ఆధారిత ఫీచర్లను జోడించి, న్యాయ ప్రక్రియలను మరింత తెలివిగా, వేగంగా, సమర్థవంతంగా చేస్తుంది. ఒక సరళమైన ఇంటర్‌ఫేస్‌తో, వినియోగదారులు ఇప్పుడు లీగల్ డాక్యుమెంట్‌లను సరిపోల్చడం, డాక్యుమెంట్ అనువాదం, రిస్క్ అనాలిసిస్, "ఇంటరాక్ట్ లీగల్ డాక్యుమెంట్ మేనేజ్మెంట్‌ను తదుపరి స్థాయికి తీసుకెళుతుంది" అని Lexlegis.ai వ్యవస్థాపకుడు సాకర్ ఎస్ యాదవ్ అన్నారు.

హల్దీరామ్ భుజియావాలాలో పాంటోమత్ భారత్ వాల్యూ ఫండ్ పెట్టుబడి

విశాలాంధ్ర - విశాఖపట్నం: కోల్‌కతాకు చెందిన హల్దీరామ్ భుజియావాలా లిమిటెడ్ తన ప్రైవేట్ ప్లేస్‌మెంట్ రౌండ్‌ను విజయవంతంగా ముగించినట్లు ప్రకటించింది. పాంటోమత్ యొక్క భారత్ వాల్యూ ఫండ్ (బివిఎఫ్) మైనారిటీ వాటా కోసం కంపెనీలో రూ.2350 మిలియన్ పెట్టుబడి పెట్టింది. హల్దీరామ్ భుజియావాలా లిమిటెడ్ తన ఉత్పత్తులను "ప్రభుజీ" బ్రాండ్ క్రింద విక్రయిస్తోంది. బ్రాండ్ అంబాసిడర్లుగా బాలీవుడ్ దిగ్గజ నటులు షారుక్ ఖాన్ మరియు రష్మికమందన్న ఉన్నారు. హల్దీరామ్భుజియావాలా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ అగర్వాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "గత 60 సంవత్సరాలలో, మేము రుచికరమైన స్నాక్స్ మరియు స్వీట్‌లను అందించడం ద్వారా నమ్మకమైన కస్టమర్ బేస్‌ను పెంచుకున్నాము" అని అన్నారు.

రీ సర్వే గ్రామసభ బహిష్కరణ

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి మండలం లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం జరిగిన రీసర్వే గ్రామ సభను లక్ష్మిపురం గ్రామ రైతులు గ్రామ సభను బహిష్కరించినారు. గ్రామసభకు భీమిలి తహశీల్దార్ రాకపోవడంతో మజ్జివలస రెవిన్యూ పరిధిలో లక్ష్మీపురం గ్రామంలో రెవిన్యూకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వున్నందున రీసర్వేలో రైతులు తాలూకా భూములు విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు వున్నందున తహశీల్దార్ ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామ సభ నిర్వహించాలని రైతులు మూకుమ్మడిగా గ్రామ సభను బహిష్క రించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లచ్చుభుక్త జగదీశ్వరరావు, భీమిలి వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, నాయకులు గాడు తాతినాయుడు, కనకల వెంకటరమణ, మొకర పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ఐటిలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - ఆనందపురం: సొంత్యాం నడింపల్లి సత్యనారాయణ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు 112 యూనిట్లను రక్తదానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్, విశాఖపట్నం ఇండియన్ రెడ్ క్రాస్ ఈ రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శంభు ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, రక్తదానం అనేది ఒక వ్యక్తికి ప్రాణదానం చేయడానికి ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ రాంబాబు, కళాశాల సీఎంఓ డాక్టర్ సుబ్బరాజు, ఎన్ఎస్ఎస్ పిఓ హరగోపాల్ పాల్గొన్నారు.

తాగునీటికి, మురుగు శుద్ధికి రూ.వెయ్యి కోట్లు

నాలుగు వార్డుల్లో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - పీఎం పాలెం: మధురవాడ భవిష్యత్ అవసరాల కోసం రూ.1,050 కోట్ల వ్యయంతో తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి ప్రాజెక్టు చేపట్టనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడితో కలిసి శుక్రవారం మీడియాతో మాట్లాడారు. రూ.550 కోట్లతో ప్రజలకు 24 గంటలూ మంచినీరు అందించే ప్రాజెక్టు, అలాగే రూ.500 కోట్లతో మురుగు నీటి శుద్ధి ప్లాంట్‌ను అందు బాటులోకి తీసుకు వస్తామని ప్రకటించారు. విశాఖ అభివృద్ధిలో మధురవాడది సింహ భాగమని చెబుతూ ప్రణాళికబద్ధమైన ఆలోచన లేకపోతే ఈ ప్రాంతం ముంబయిలోని ధారావీ మురికివాడలా తయారయ్యే ప్రమాదముందని పేర్కొన్నారు. 5, 6, 7, 8 వార్డుల్లో 255 అభివృద్ధి పనులకు రూ.69.20 కోట్లు, మంచినీటి పనులకు మరో రూ.31.90 కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భీమిలిలో 500 ఎకరాలను వి.ఎం.ఆర్.డి.ఎ. ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరిస్తోందని తెలిపారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చాక భీమిలి, మధురవాడ ప్రాంతం హైదారాబాద్‌లోని గచ్చిబౌలి, మాదాపూర్ స్థాయిలో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. 2014-2019 కాలంలో రూ.4,500 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో హాజరవుతున్నట్టుగానే ఇక మీదట నగరంలో కూడా ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ లో పాల్గొంటానని చెప్పారు. పారిశుధ్యం, మంచినీటి సరఫరా, రోడ్లు వంటి ప్రజా సమస్యలను తెలుసుకోవటానికి తనిఖీలు చేపడతానని ప్రకటించారు. భీమిలిలో ప్రధానమైన మూడు రోడ్లను విస్తరించనున్నామని తెలియజేశారు.

5వ వార్డులో రూ.10 కోట్ల పనులకు శంకుస్థాపన

జీవీఎంసీ 5వ వార్డు పరిధిలో సాయిరాం నగర్ కాలనీ, బోడమెట్టపాలెం, నగరంపాలెం ప్రాంతాల్లో రూ.10.61 కోట్ల అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం శంకుస్థాపన చేశాను. వీటిలో మంచినీటి సరఫరా, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రెయిన్లు, పార్కుల్లో మౌలిక సదుపాయాలు, ప్రహరీలు, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితరాలు ఉన్నాయి. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడు, వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, కూటమి నాయకులు వాండ్రాసి అప్పలరాజు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, దాసరి శ్రీనివాస్, నాగోతి సత్యన్నారాయణ, కె.రామానాయుడు, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాపులుప్పాడ డంపింగ్ యార్డ్, బయోగ్యాస్ ప్లాంట్ పరిశీలన

విశాలాంధ్ర - మధురవాడ: మహా విశాఖ నగరపాలక సంస్థ జోన్-2 పరిధిలో గల కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ సమీపంలో ఉన్న బయో సిఎన్‌జీ ప్లాంట్‌ను మరింత అభివృద్ధి పరచాలని, కాపులుప్పాడ డంపింగ్ యార్డ్‌కు క్లాప్ వాహనాల ద్వారా తరలించిన వ్యర్థాల కొరకు కొరకు ఒక ప్రత్యేకమైన ర్యాంపును ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఆయన కాపులుప్పాడ బయో సి.ఎన్.జి.ప్లాంట్‌ను, డంపింగ్ యార్డ్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. కమిషనర్ ముందుగా కాపులప్పాడ డంపింగ్ యార్డ్ ప్రాంతంలోనున్న బయో సి.ఎన్.జి.ప్లాంట్‌ను సందర్శించి బయోగ్యాస్ ఉత్పత్తి, తయారీ ప్రక్రియ తదితర అంశాలపై వైజాగ్ బయో ఎనర్జీ ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులు కె.ఎస్.రాజాను ఆరా తీశారు. బయో సిఎన్జి ప్లాంట్ ఇన్స్టాల్డ్ కెపాసిటీ ఒక రోజుకు 1000 కేజీల ఉత్పత్తి కలిగి ఉన్నదని, 5 టన్నుల సాలిడ్ మెన్యూర్, 45 వేల లీటర్ల లిక్విడ్ మెన్యూర్, 30 టన్నుల బయో సి.ఎన్.జి. ఒక రోజుకు తయారవుతుందని, 50 వేల లీటర్ల ఆర్గానిక్ స్లర్రీ విడుదలవుతుందని కమిషనర్‌కు నిర్వాహకులు వివరించారు. విడుదలైన ఆర్గానిక్ స్లర్రి నుండి పునర్వినియోగ ప్రక్రియను జరపాలని, అలాగే ప్లాంట్‌కు రోజు చేరుతున్న వ్యర్థాలను ప్లాంట్ ప్రవేశ ప్రాంతంలో పడవేయకుండా వాటికోసం ప్రత్యేకంగా ఒక పిట్ మాదిరిగా లీచట్‌ను ఏర్పాటు చేసుకోవాలని, ఒక వారం రోజుల్లోగా ఈ బయో సిఎన్‌జి ప్లాంట్ మరింత అభివృద్ధికి ప్రణాళికను చేపట్టి నివేదికను సమర్పించాలని నిర్వాహకులకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఆ సమీపంలో ఉన్న కంపోస్టు తయారీ పిట్స్‌ను సందర్శించి తయారైన ఎరువును పరిశీలించారు. ఇకపై కంపోస్టు తయారీ కోసం వచ్చిన తడి వ్యర్థాలను బయోగ్యాస్ ప్లాంట్‌కు తరలించాలని సహాయ వైద్యాధికారి డాక్టర్ కిషోర్ కుమార్‌ను కమిషనర్ ఆదేశించారు. అనంతరం కాపులప్పాడలో డంపింగ్ యార్డ్ నందు క్లాప్ వాహనాల ద్వారా తరలిస్తున్న వ్యర్థాలను పరిశీలించి అధిక మొత్తంలో వ్యర్థాలు ఎందుకు పేరుకుపోయి ఉన్నాయని సహాయ వైద్యాధికారిని ఆరా తీశారు. వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు వ్యర్థాలను జిందాల్ ప్లాంట్ కు తరలించేందుకు వీలుగా వెంటనే ఒక ర్యాంపును నిర్మించాలన్నారు. అక్కడ ఉన్న రాగ్ పిక్కర్ల ను గమనించి చేతులకు బ్లౌజులు, కాళ్లకు బూట్లు తప్పనిసరిగా తొడుక్కోవాలని వారికి కమిషనర్ సూచించారు. రాక్ పిక్కర్ల కొరకు ప్రత్యేకంగా ఒక మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ను ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజును కమిషనర్ ఆదేశించారు. ఆ ప్రాంతంలో బయో మైనింగ్ ప్రదేశాన్ని పరిశీలించి వాటికి ప్రత్యేకంగా ఫోటోలు తీసి, ఆ ప్రాంత విస్తీర్ణం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామకృష్ణకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెండవ జోనల్ కమిషనర్ పి.సింహాచలం, అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కూటమి కృషి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి: మత్స్యకారుల సంక్షేమం, జీవనవిధానం మెరుగుదలకు కూటమి సర్కార్ నూతన విధానపరమైన పాలసీలతో అడుగులు వేస్తుందని భీమిలి జోన్ 3వ వార్డు అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం మత్స్యకారుల గ్రామం బోయవీధిలో రామాలయం వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమం గంటా నూకరాజు సమక్షంలో నిర్వహించారు. వంద మందికి పైగా క్రియాశీల సభ్యత్వం పొందిన టిడిపి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభ్యత్వాల నమోదుకు పిలుపునిచ్చిన తరువాత ఎక్కువగా యువత, మహిళలు స్పందించడం అభినందనీయమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. వీరిద్దరూ ఈ రాష్ట్ర సంక్షేమానికి రెండు కళ్ళు అని అన్నారు. మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సర్కార్ నూతన పాలసీ విధానంతో అడుగులు వేస్తుందని అన్నారు. మత్స్య కారులకు అండగా ఉంటూ, వారి జీవన విధానం మెరుగుదలకు విశిష్ట కృషి చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు. ఇప్పుడు కూటమిగా ఏర్పడిన టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఐక్యతతో ఇంకా మెరుగైన సేవలు మత్స్యకారులకు అందటం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చరకల రమణ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, కాసరపు ఎల్లాజీ, రాజగిరి రమణ, కొక్కిరి నూకరాజు, తెడ్డు సింహాద్రి, వియ్యపు పోతురాజు, వాసుపల్లి వంశీ, వాడమొదలు తవుడయ్య, తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి విశాఖలో సోలార్ ఎక్స్ పో

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సోలార్ ఎక్స్ పో పోస్టర్‌ను ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఆవిష్కరించారు. పిఎం సూర్యఘర్ కార్యక్రమానికి మద్దతుగా రూఫ్ టాప్ సోలార్‌పై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్ఈ ఎక్స్ పేరిట 'సోలార్ రెన్యువబుల్ ఎనర్జీ ఎక్స్‌పో 2024'ను విశాఖపట్నం ఆంధ్రాయూనివర్సిటీ గ్రౌండ్స్‌లో నవంబర్ 22వ తేదీ నుంచి మూడు రోజులపాటు భారీగా నిర్వహించనున్నారు. ఏపీఈపీడీసీఎల్, నెడ్ కేప్ సహకారంతో నిర్వహించనున్న ఎక్స్‌పోలో వివిధ రకాల సోలార్ సంస్థలు, రుణ సహాయాన్ని అందించే బ్యాంకులు, స్టాల్స్‌ను ఏర్పాటు చేయనున్నాయి. ఎక్స్‌పోను సందర్శించేందుకు ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పించనున్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.హేమకుమార్, ఉపాధ్యక్షులు వి.నాగరాజు, కార్యదర్శి సిహెచ్.రామమోహన్‌రావు, కోశాధికారి సిహెచ్.జయ బాబు తదితరులు పాల్గొన్నారు.

సింధు సెంటర్ ఫర్ బ్యాడ్మింటన్ అండ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్‌కు శంకుస్థాపన

- విశాఖపట్నం వేదికగా బ్యాడ్మింటన్ అభివృద్ధికి పీవీ సింధు అంకురార్పణ
- భవిష్యత్ తరం క్రీడా ఔత్సాహికులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అద్భుత క్రీడా శిక్షణ వేదిక

విశాలాంధ్ర /విశాఖపట్నం: విశాఖపట్నంలో పివి %ౌ%సింధు సెంటర్ బ్యాడ్మింటన్, స్పోర్ట్స్ ఎక్సలెన్స్ సెంటర్ తో క్రీడా రంగానికి మరోసారి తన వంతు కృషికి నాంది పలికింది. ఈ ప్రయత్నం విశాఖపట్నంలో బహుళ క్రీడలతో పాటు విభిన్న క్రీడా విభాగాలలో అథ్లెట్ల పోషణ, సాధికారత కోసం ప్రత్యేక వేదిక గా ప్రపంచ స్థాయి సౌకర్యాలాన్నింటిని నెలకొల్పడానికి మొదటి అడుగును సూచిస్తుందన్నారు. ఈ అంతర్జాతీయ స్థాయి క్రీడా వేదిక కోసం సింధు, టీమ్ పీవీఎస్ స్థానిక సవాళ్లను ఎదుర్కొని.., ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు, పోలీస్ కమిషనర్ బాగ్చి గారు, విశాఖపట్నం కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ అందించిన అమూల్యమైన మద్దతు, ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ఈ మైలురాయిని చేరుకోవడంలో వీరందరి మద్దతుతో దేశ వ్యాప్తంగా ఉన్న క్రీడాకారుల ఆకాంక్షలకు అనుగుణంగా సింధు కలను సాకారం చేయడంలో సహాయపడింది. ఈ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్‌ను పర్యవేక్షించేందుకు పెవిలియన్ ఇన్‌ఫ్రా, కార్తీక్‌లకు బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా పివి సింధు తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ... "వైజాగ్‌లోని ప్రజల కోసం ఈ అద్భుత కేంద్రాన్ని నిర్మిస్తున్నందుకు నిజంగా నేను కృతజ్ఞురాలినన్నారు. నా ఈ లక్ష్యానికి ఒక స్థానాన్ని ఎంపిక చేసుకోవడానికి అద్భుతమైన వైజాగ్ నగరం కంటే మెరుగైన స్థలాన్ని నేను ఊహించలేకపోయానన్నారు. ఈ కేంద్రం అన్ని స్థాయిల అథ్లెట్లతో, అంకితభావం, క్రమశిక్షణ నుండి వచ్చే నూతన తరాన్ని క్రీడా నైపుణ్యాలున్న భవిష్యత్ కోసం మార్గనిర్దేశం చేసేందుకు ఒక గమ్యస్థానంగా, అంతే కాకుండా ఈ ప్రయాణంలో మంచి సలహాదారులను, నిపుణులను పొందే స్థలంగా ఉంటుందన్నారు. వ్యక్తిగతంగా నా ఆలోచనలను ప్రతిబింబించే ఈ ప్రాజెక్ట్ .... ఒలంపియన్ గా నన్ను నిలబెట్టి, నా ప్రయాణానికి మద్దతునిచ్చిన క్రీడా సమాజానికి మళ్లీ తిరిగి ఏదైనా ఇవ్వాలనే నా ధృఢ సంకల్పంతో రూపుదిద్దుకున్నదన్నారు. ముఖ్యంగా యువ క్రీడాకారులు ప్రపంచ స్థాయి శిక్షణ పొందడంతో పాటు, వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి అవసరమైన మద్దతును అందించగలిగేత క్రీడా శిక్షణ వేదికను నిర్మించాలని కలలు కన్నానన్నారు. ఈ కేంద్రం కేవలం సదుపాయాలను అందించడానికి మాత్రమే కాకుండా విభిన్న ప్రణాళికలను ఏర్పాటు చేశామన్నారు. భారతీయ బ్యాడ్మింటన్. ఫలితాల పరంగా సవాళ్లను ఎదుర్కొంటున్నందున, తదుపరి తరానికి దారి చూపడం, మార్గనిర్దేశం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నానన్నారు. బాయ్, సాయి నుండి అథ్లెట్లు పొందుతున్న అద్భుతమైన మద్దతుతో, నేను ఒక వైవిధ్యమైన ప్రస్థానాన్నీ అందించగలనని భావిస్తున్నానన్నారు. భారతీయ బ్యాడ్మింటన్‌ను మరింత అభివృద్ధి చేయడమే కాకుండా మొత్తంగా మన దేశంలో క్రీడల వృద్ధికి దోహదపడేలా ఒక వైవిధ్యాన్ని సృష్టించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నానన్నారు. ఈ ప్రయత్నంలో "గ్రీన్‌కో"తో విలువైన భాగస్వామ్యం కీలకంగా తోడ్పాటును అందించిందన్నారు. గ్రీన్‌కో భాగస్వామ్యంతో పాటు గోపి అంకుల్ అందించే దృఢమైన మద్దతుతో ఈ కేంద్రం శ్రేష్ఠతతో వైవిధ్యమైన అవకాశాలను కల్పిస్తుందని విశ్వసిస్తున్నాను" అని సింధూ తెలిపింది.